# అహ్మదియ్య జమాఅత్‌కు అందుతున్న దైవ సహాయ, సహాకార సంఘటనల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 11.08.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ○ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ○ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ○ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

అల్లాహ్ తఆలా వాగ్దానము మేరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని జమాఅత్ మీద ప్రతి రోజు అల్లాహ్ తఆలా అనుగ్రహముల వర్షము కురుస్తుంది. దీని ప్రస్తావన జల్స నివేదకలో చేయబడుతుంది. కాని కొద్ది సమయములో అన్నింటిని ప్రస్తావించుట సాధ్యము కాదు. వాటిలోని కొన్నింటిని నేడు కూడ ప్రస్తావింతును.

కన్హాసా లోకల్ మిష్నరీ హమీద్ గారిట్లు వ్రాసిరి. వీరా నగరములో మన రేడియో కార్యక్రమాలను విని స్థానిక ఇమామ్ మస్జిద్ ఈసా గారు జమాఅత్‌ను సంప్రదించి, మిషన్ చేరుకొని, జమాఅత్ సందేశమును అర్థము చేసుకొని బైఅత్ చేసిరి. అనంతరం తమ గ్రామమునకు తిరిగివెళ్లి ప్రచారము చేసిరి. తద్వారా 24 మంది సభ్యులు జమాఅత్‌లో చేరిరి. తర్వాత మన ముబల్లిఘ్ ఆ గ్రామాణ్ణి సందర్శించిరి. ఇలా మరో 8 మంది జమాఅత్‌లో ప్రవేశించారు. ఈ విధంగా అక్కడ క్రొత్త జమాఅత్ ఏర్పడినది.

కన్హాసాలోని ఒక రాష్ట్రము మాయిాన్ దూంబేలోని ఒక గ్రామములో ముఅల్లిమ్ మునవ్వర్ గారిని ప్రచారము కొరకు పంపబడెను. అక్కడ వారు పంఫ్లెట్స్ పంచి పెట్టిరి. అప్పుడు కొందరు దుష్టులైన ప్రజలు రాళ్లు విసుర్తు, అల్లరి చేసిరి. ముఅల్లిమ్ గారు రాళ్ల నుండి తప్పించుకొంటూ ప్రచారము చేసిరి. వారి సహనము, ఓపికను చూసి ప్రజలు చాలా ప్రభావితులైరి. అక్కడి మస్జిద్‌లోకి వెళ్లి ప్రజల ప్రశ్నలకు సంతృప్తికర సమాధానలు ఇచ్చిరి. 40 నుండి 42 మంది ఈ ప్రచారముతో ప్రభావితులై బైఅత్ చేసిరి. తద్వారా క్రొత్త జమాఅత్ ఏర్పడెను.

గనీ బసావ్ ఇమామ్ తమానే గారిట్లు తెలిపిరి. మీరు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, పవిత్ర ఖుర్ఆన్, హదీస్‌ను విశ్వసించరని తరచుగా మేము జమాఅత్ గురించి వినేవారిమి. నేడు మేము

జల్సలో మీ ఖలీఫా గారిని చూశాము, విన్నాము. వారు అల్లాహ్ తఆలా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, పవిత్ర ఖుర్ఆన్, హదీస్ ఉపదేశములను బోధించారు. జమాఅత్‌నకు వ్యతిరేకంగా అసత్య ప్రచారము చేయబడుతుందని నాకు నమ్మకము కలిగినది. దైవ సంస్థలకు విరుద్ధంగా ఎల్లప్పుడు అబద్ధ ప్రచారము చేయబడుతుంది. అందుకే నేను అహ్మదియ్య జమాఅత్‌లో ప్రవేశిస్తున్నాను.

బ్రూండీలోని ఒక నగరములో జమాఅత్ మస్జిద్‌ను మూసివేయాలని సున్నీ మస్జిద్ ఇమామ్ చాలా ప్రయత్నించెను. కాని అతని కృషి ఫలించలేదు. మన ముఅల్లిమ్ గారిని పిలిపించుకొని మసీహ్ మరణము గురించి చర్చ మొదలు పెట్టెను. మన ముఅల్లిమ్ గారు నిదర్శనములు ఇవ్వగా వారు సమాధానము ఇవ్వలేక పోయిరి. కావున జమాఅత్ మీద అవిశ్వాస ఫత్వా జారీ చేసెను. వారికి చెందిన ఒక వ్యక్తి ఇట్లనెను. జమాఅత్ ఇస్లాం అర్థమవుతుంది. కాని మీరు చెప్తున్నది అర్థము కావడం లేదు. వారు పరస్పరం వివాదానికి దిగిరి. కావున ప్రభుత్వము మూడు నెలల కొరకు వారి మస్జిద్‌ను మూయించెను. అహ్మదీయుల మస్జిద్‌ను మూసివేయండని, గోపురములు, మిహ్రాబ్‌లను ధ్వంసం చేయండనే పాకిస్తాన్ నామమాత్రపు ఉలమాల పద్ధతిని ఇప్పుడు ప్రతి చోట అవలంభిస్తున్నారు. గోపురములు నిర్మించే హక్కు అహ్మదీయులకు లేదని పాకిస్తాన్‌లోని ఏ చట్టములో వ్రాసి లేదు. కాని ఈ నామమాత్రపు ఉలమాల ముందు ప్రభుత్వము మోకరిల్లక తప్పడం లేదు. నష్టము కలిగించుటకు ఈ మౌల్వీలు తమ వంతు పూర్తిగా ప్రయత్నము చేస్తున్నారు. కాని ఏదో ఒక రోజు వీరందరు తమంతట తామే మరణింతురు. ఇన్‌షాఅల్లాహ్.

మనము పవిత్ర ఖుర్ఆన్ ముద్రించకూడదని పాకిస్తాన్‌లో మనపై ఆంక్షలు విధించబడెను. మీరు పవిత్ర ఖుర్ఆన్ ఎందుకు వింటున్నారని కూడ కొందరిపై వాజ్యములు మోపబడినవి. ఈ నామ మాత్రపు ముస్లిముల ఇస్లాం ఇదే. ఇందుకు పోటీగా అల్లాహ్ తఆలా మనకు అవకాశములను అందిస్తున్నాడు. తన్జానియాలోని ఒక ముఅల్లిమ్ గారిట్లు తెలిపిరి. 30 కిలో మీటర్ల దూరము నుండి ఒక వ్యక్తి ఫోన్ చేసి నేను పవిత్ర ఖుర్ఆన్ సవాహీలీ అనువాదము కొనుగోలు చేయదలచితినని చెప్పెను. వారి ప్రాంతములో లభించునని వారికి చెప్పబడెను. కాని నాకు జమాఅత్ అనువాదము, విశ్లేషణ ఇష్టమైనందున అదే కావాలని వారు తెలిపిరి.

పశ్చిమ ప్రాంతములోని కొన్ని దేశములలో కూడ అనగా స్వీడన్, డెన్మార్క్ మొదలగు వాటిలో పవిత్ర ఖుర్ఆన్‌ను అవమానించడం జరుగుతుంది. అక్కడ కూడ ఇస్లాం అందమైన బోధనను ప్రవేశపెట్టగా వ్యతిరేకుల వ్యవహారములు మారిపోతుంటాయి. నేడు అహ్మదియ్య జమాఅత్ మాత్రమే పవిత్ర ఖుర్ఆన్ స్థాయిని పెంచుటలో, దాని బోధనను వ్యాపింపజేయుటలో నిమగ్నమై వున్నది.

పవిత్ర ఖుర్ఆన్ ప్రచురణ, ఇస్లామీయ బోధనల లిటరేచర్ ప్రజలపై ఎలా ప్రభావము చూపుతుందో సూచించు ఒక సంఘటన కూడ తెలుపుతాను. గోలాఘాట్ పుస్తక శిబిరం సందర్భమున ఒక ముస్లిం

మహిళా ప్రొఫెసర్ షబానా యాస్మీన్ గారు మన పుస్తక శిబిరమును సందర్శించి చాలా సంతోషపడిరి. వచ్చి నేరుగా పవిత్ర ఖుర్ఆన్ ఆసామీ అనువాదము తీసుకొనిరి. నేడు నా స్వప్నము పూర్తి అయినదని తమ తోటి ప్రొఫెసర్‌కు చెప్తూ ఇట్లనిరి. నేను చాలా కాలము నుండి పవిత్ర ఖుర్ఆన్ ఆసామీ అనువాదమును వెతుకుతుంటిని. నా ఒక ఉపాధ్యాయులు నాతో పవిత్ర ఖుర్ఆన్ ఆసామీ అనువాదము అడుగుతుండిరి. కాని నా దగ్గర పవిత్ర ఖుర్ఆన్ ఆసామీ అనువాదము లేనందున నేను వారికి ఇవ్వలేక పోతిని. కనుక నాకు చాలా పశ్చత్తాపము కలుగుతుండెను. నేను ముస్లిం అయినందుకు విచారము కలుగుతుండెను. నా ఉపాధ్యాయుడు మృతి చెందిన తర్వాత నేడు నాకు ఈ పవిత్ర ఖుర్ఆన్ లభించినది.

ధీమాజీ బుక్ ఫెయిర్‌లో ఒక హిందూ మహిళ బాస్తీదుబారాస్ వచ్చిరి. వీరు లార్డ్ శివ మందిరమును నిర్మిస్తున్నారు. దాని ప్రచారము కూడ చేస్తారు. ఈ ప్రాంతములో ఇస్లాం జనాభా తక్కువ వున్నను ఇక్కడ ఇస్లామీయ బుక్ స్టాల్ పెట్టినారని ఆశ్చర్యానికి గురైరి. ఆమె మన స్టాల్ వద్ద సంభాషించిరి. చాలా ఆనందముతో తిరిగి వెళ్లిపోయిరి. మరుసటి రోజు మరల వచ్చిరి. స్టాల్‌లో వున్న వారందరి కొరకు ఫలములు మొదలగు వస్తువులను తెచ్చిరి. ఇంకా పవిత్ర ఖుర్ఆన్ చూసి చాలా ఆనందపడిరి. ఆమె పవిత్ర ఖుర్ఆన్ కొనుగోలు చేస్తూ నేడు మీరు నా జీవితములోని ఒక స్వప్నమును పూర్తి చేశారని తెలిపిరి.

చవిరి శాసనము పవిత్ర ఖుర్ఆన్ గ్రంథమును పఠించుట, వినుట, దగ్గర పెట్టుకొనుట పాకిస్తాన్ లోని అహ్మదీయులపై నిషేధించబడెను. వారి దృష్టిలో ఇదొక పెద్ద నేరము. ఇదే గ్రంథముతో నేడు అహ్మదియ్య జమాఅత్ ప్రపంచములో ఇస్లాం సందేశమును అందిస్తున్నది, ప్రపంచ సంస్కరణ చేస్తున్నది. మైక్రోనేషియా ముబల్లిఘ్ షర్జీల్ గారిట్లు తెలిపిరి. కొంత కాలము క్రితం సైమన్ గీడన్ అనే ఒకరు జమాఅత్‌ను సంప్రదించి పవిత్ర ఖుర్ఆన్ పొందిరి. కొంత కాలము గడిచిన తర్వాత నేను మీతో భేటీ కావాలని అకస్మాత్తుగా వారి మెసేజ్ (సందేశము) వచ్చెను. మస్జిద్‌కు చేరుకొని ఇట్లు తెలిపిరి. జీవితమంతా బైబిల్‌ను చాలా విస్తారంగా చదివినాను. ప్రయత్నించినను దాని బోధన హృదయమునకు హత్తుకోలేదు. ఏమాత్రం అర్థము కాలేదు. కాని పవిత్ర ఖుర్ఆన్ పఠించడం మొదలు పెట్టినప్పటి నుండి దాని ఒక్కొక్క అక్షరం నేరుగా మనసులోకి ప్రవేశిస్తుంది. నేను జీవితమంతా పవిత్ర ఖుర్ఆన్ బోధన నుండి దూరమున్నాను. ఇదెలా సాధ్యమైంది! ఇప్పుడు వారు జమాఅత్‌లో ప్రవేశించడమే కాక ఎంతో ధైర్యముతో ఇస్లాం ప్రచారము చేస్తున్నారు.

బుర్కీనాఫాసులోని మహ్దీఆబాద్ నివాసి సయీద్ వజీకా గారిట్లు తెలిపిరి. మా గ్రామములోని అధికులు అహ్మదియ్యత్‌ను స్వీకరించినప్పుడు మా బంధువొకరు మమ్ములను సవూది అరేబియాకు పిలిపించెను. మాకు ఖానా కాబా చూపించి వహాబియ్యత్‌ను అవలంభించండి, అహ్మదియ్యత్‌ను వీడండని హితవు పలికెను. నేనిట్లు బదులిచ్చితిని. ఈ పుణ్యక్షేత్రపు నీడలో నిలబడి నేను దుఆ చేస్తున్నాను.

అహ్మదియ్యత్‌ను విడిచిపెట్టే ఏ సందర్భము నా జీవితములో రాకూడదు గాక! అంతకు ముందే అల్లాహ్ తఆలా నాకు విశ్వాస స్థితిలోనే మరణము ప్రసాదించుగాక! వారి ఆ బంధువు భేటి అగుటకు బుర్కీనాఫాసు వచ్చినప్పుడు అల్‌హాజ్ ఇబ్రాహీమ్ గారు సందేశము అందివ్వగా అతడు కూడ అహ్మదీ అయ్యెను.

నైజేరియా పౌరుడొకరు అహ్మదియ్యత్‌ను స్వీకరించు అనుగ్రహము పొందిరి. అంతకు ముందు వారు వ్యతిరేక పక్షములో క్రియాశీల సభ్యునిగా వుండిరి. అహ్మదియ్యత్ స్వీకరించిన తర్వాత వారికి తీవ్రమైన వ్యతిరేకత ఎదురయ్యెను. ఒక రోజు వారు తమ వ్యవసాయ క్షేత్రములో పని చేస్తుండగా భారీ తుఫాను వచ్చెను. నువ్వు ఏదో ఒక రోజు తమ పని నుండి తిరిగి వచ్చినప్పుడు నీ ఇల్లు నాశనమైనట్లు చూచెదవని చెప్పిన వ్యతిరేకుల మాట అప్పుడు వారికి గుర్తుకొచ్చెను. కావున వారిట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! ఈ జమాఅత్ నీ జమాఅత్ అయినచో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిజంగానే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్త అందించిన మహ్దీ మౌవూద్ అయినచో నా ఇల్లు పడిపోకుండా చూడుము. వారు తిరిగి వచ్చినప్పుడు వారి ఇంటి ప్రతి గదిని సురక్షితంగా పొందిరి. ఎలాంటి నష్టము కలుగ లేదు. వాస్తవానికి వారి చుట్టు ప్రక్కల ఇండ్లన్ని నేలమట్టమయ్యెను. ఇది దైవ జమాఅత్ అని వారికి నమ్మకము కలిగెను.

ప్రపంచములోని వివిధ ప్రాంతాలలో అల్లాహ్ తఆలా సహాయ సహాకారాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అందుతున్నట్లు కనిపిస్తున్నవి. వారు (అ) మనకు స్వచ్ఛమైన ఇస్లాం బోధన అందించిరి. ఈ సంఘటనలు అహ్మదియ్యత్ సత్యమైనదనుటకు నిదర్శనము. ఇవి ప్రజల విశ్వాసమును దృఢపరుస్తున్నవి. అల్లాహ్ తఆలా ప్రపంచవాసులకు గుణపాఠము కలిగించి, విశ్వాసము, సత్యమును స్వీకరించుటకు అనుగ్రహించుగాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రస్తుతం కోవిడ్ మహమ్మారి మరల విజృంభిస్తుంది. కనుక ప్రజలు జాగ్రత్తగా వుండవలెను.

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ నలుగురు మృతుల సద్గుణములను ప్రస్తావించి, జుమా నమాజ్ తర్వాత ఆయా మృతుల పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ـ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ـ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ـ وَنَشْهَدُ أَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ـ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِى الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ـ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ـ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ـ

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*